## పిజీ సీట్ల కోసం దరఖాస్తుల ఆహ్వానం

- ప్రిన్సిపాల్ డా. జై కిషన్ ఓజా



లక్షెట్టిపేట్, నవంబర్ 25(మనం న్యూస్): పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో మిగిలిపోయిన పీజీ సీట్ల కోసం ఆసక్తి కలిగిన విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తునట్లు ప్రిన్సిపాల్ డా. జైకి షన్ ఓజా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, కళాశాలలో గల ఏం ఎస్సీమ్యాథమేటిక్స్, కంప్యూటర్స్, ఏం కామ్ కోర్సులలో సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. వీటిలో ప్రవేశానికి ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించిన కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (సీపీ గెట్)పరీక్ష రాసి ఉత్తీర్ణులు అయిన వారు లేదా డిగ్రీలో 50 శాతం మార్కు లతో ఉత్తీర్ణత సాధించినవారు. కళాశాలలో వెంటనే దరఖాస్తు చేసుకో వాలన్నారు. తుది ఫలితాల జాబితా (సీపీ గెట్) కన్వీనర్ ఆదేశాల ప్రకారం ఉంటు oదన్నారు.స్పాట్ అడ్మిషన్ కోసం ఫీజు మొత్తం ముందే చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాలకు 8978250444 నంబర్ లో సంప్రదించాలన్నారు.

## తనిఖీలలో జప్తు చేసిన కోటి 63లక్షల 72వేల360 రూపాయలు

- కోటి 23లక్షల 72వేల 360 రూపాయలు విడుదల
- కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్‌ఖాన్



పెద్దపల్లి,నవంబర్25(మనంప్రతినిధి)అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఇప్పటి వరకు తనిఖీలలో కోటి 63లక్షల 72వేల 630 రూపాయలు నగదు జప్తు చేసి, సంబంధిత వ్యక్తులు సమర్పించిన ఆధారాలను తనిఖీ చేసిన జిల్లా గ్రీవెన్స్ కమిటీ, కోటి 23లక్షల 72వేల 630 రూపాయల నగదు ను శనివారం విడుదల చేసినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. సరైన ఆధారాలు సమర్పించని 40లక్షల రూపాయల నగదును విడుదల చేయలేదని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులకు ఎప్పటి కప్పుడు స్పందిస్తున్నామని, ఇప్పటి వరకు సివిజల్ యాప్ ద్వారా ఇప్పటివరకు 187 ఫిర్యాదులు, 1950టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఇప్పటి వరకు 1551 ఫిర్యాదులు వచ్చాయని, తవా టిని పరిష్కరించామని జిల్లా కలెక్టర్ ఆప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రజాసేవ కోసమా రాజకీయ లబ్దికోసమా

- పదవి ఉంటే ఓరేటు...పదవిలేకుంటే మరో రేటు..!?
- లీడర్లు అమ్ముడుపోయారు... క్యాడర్ సంగతి మరిచారు...
- నాలుగో స్థానంలోకి దిగజారిన ఏనుగు.



పెద్దపల్లి, నవంబర్ 25 (మనం ప్రతినిధి) : పెద్దపల్లి నియోజక వర్గంలో రోజు రోజుకు దిగజారు రాజకీయాలు దర్శనమిస్తున్నాయి. ఇంత దిగజారుడు రాజకీయాలు ఎప్పుడు చూడలేదని పట్టణంలో ముక్కున వేలేసుకుంటున్నారు. ప్రజాసేవ కోసం వచ్చారా లేక రాజకీయ లబ్దికోసం వచ్చారా అని పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ంలో ప్రజలు దుమ్మెత్తి పోసు్తన్నారు. ఇంత నీతిమాలిన రాజకీయాలు మేము ఎప్పుడూ చూడలే దని రచ్చబండ వద్ద చర్చ జరుగుతోంది. పదవి ఉంటే ఓరేటు.. పదవి లేకుంటే మరో రేటు ఒక్కో తలకాయకు ఒక్కో రేటు కట్టి సంతలో గేదెలు కొన్నట్లు జోరుగా కొనుగోలుచేసి ఏకంగా గెలుపుపై ధీమాగా ఉన్నారు. కానీ అసెంబ్లీ నియోజకవర్గంలో అందుకు పూర్తిగా బిన్నంగా ఉంది. నియోజకవర్గంలో ఏనుగు నాలుగో స్థానంలోకి దిగజారిపోయిందని పలువురు అనుకుంటు న్నారు. డబ్బులుంటే గెలుపు అం త సులువా...? బహుజనుల కోసం అంటూ డబ్బులు ఎర చూపి యదేచ్చగా లీడర్లను కోనుకోలు చేసి భ్రష్టుపట్టించారు. లీడర్లను కొనుగోలు చేసి మరీ క్యాడర్ సంగతి మరిచిపోయారు. క్యాడర్ లేకుంటే లీడర్ ఎక్కడిదని, కొంతమంది క్యాడర్ లీడర్లకు వ్యతిరేకంగా ఎదురు తిరుగుతూ వారికి నచ్చినట్లు ఆయా పార్టీలతో మమేకమయ్యారు. ప్రజాసేవకు వచ్చినట్టు లేదని... కేవలం రాజకీయ లబ్దికోసమే వచ్చినట్టు ఉందని, డబ్బులుంటే ఏదైనా సాధించవచ్చనే భ్రమలో ఉన్నారని బీఎస్పీ పార్టీ అభ్యర్థిపై పట్టణంలో ప్రజలు మండిపడు తున్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ప్రజా సేవ చేస్తూ కొంత కాలంగా పదివిలో ఉన్నా లేకపోయినా ప్రజలతో మమేకమై ఉన్నావా రు కూడా ఇంతధీమాగా లేకపోవడం విడ్డూరంగా ఉంది.

## రెనే హాస్పిటల్‌లో ఇక నుండి ఇహెచ్ఎస్ వైద్యసేవలు

కరీంనగర్, నవంబర్ 25 (మనం న్యూస్):రెనే హాస్పిటల్ లో ఇక నుంచి ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ కింద సేవలు అందించనున్నట్లు ఆస్పత్రి చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ బంగారి స్వామి పేర్కొన్నారు. ఆస్పత్రికి ఇహెచ్ఎస్ అనుమతి లభించగా, టిఎస్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందూరి రాజిరెడ్డితో పాటు సంఘ బాధ్యులు బంగారి స్వామిని అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణలోనే అత్యాధునిక వైద్య సదుపాయాలు కలిగి లక్షలాదిమంది ప్రజలకు ఉత్తమ నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న రెనే హాస్పిటల్ కు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ద్వారా చికిత్సనందించేందుకు అనుమతి లభించడం ఆనందదాయకమన్నారు. దీంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు సమీప జిల్లాల ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్టీయు రాష్ట్ర బాధ్యులు బండ నరసింహారెడ్డి, పాలోజి రవీందర్, కాలువ లక్ష్మణ్, ఆర్.సీతారాంరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కె. సత్యనారాయణ, అన్నాడి లక్ష్మారెడ్డి, మక్సూద్ అహ్మద్, పెద్దపెల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలమ దాసరి రవి, కరీంనగర్ జిల్లా ఆర్థిక కార్యదర్శి కటకం అశోక్ కుమార్, దేశ రఘుకుమార్, సురేందర్ రెడ్డి, మురళి, నారాయణరెడ్డి, వేణు, కాంతయ్య, వెంకటరమణ, విద్యాసాగర్, శ్రీనివాస్, నరేష్, కృష్ణారెడ్డి, గోపాల్, శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల జీవితాల్లో వెలుగు నింపింది కేసీఆర్

- దివ్యాంగులకు అండగా ఉంటాం



హుజురాబాద్, నవంబర్ 25 (మనం న్యూస్):గత 60 సంవత్సరాలుగా దివ్యాంగుల కోసం ఆలోచించిన ప్రభుత్వం లేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ దివ్యాంగుల కోసం ఆలోచించి దేశంలోనే ఎక్కడ లేని విధంగా 4వేల పెన్షన్ ఇస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు కేసీఆర్ అని హుజురాబాద్ నియోజకవర్గం టిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ లోని వెంకట సాయి గార్డెన్ లో జరిగిన దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాటాడారు. దివ్యాంగులకు ఒక ఆసరాగా నిలుస్తూ వారిబాగోగుల కోసం తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి అధికారంలోకి వస్తే పెన్షన్ ని 6000 చేస్తామని గొప్ప నిర్ణయం తీసుకున్నారని అన్నారు. రానున్న రోజుల్లో దివ్యాంగుల కోసం మరిన్ని పథకాలు అమలు చేస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. అలాగే ఆరోగ్యశ్రీని ఐదు లక్షల నుంచి 15 లక్షలకు పెన్షన్ ఉన్నామని, సౌభాగ్య లక్ష్మి పేరుతో అర్హులైన మహిళలందరికీ ప్రతినెల 3000 అందిస్తామని అన్నారు. దీంతోపాటు గ్యాస్ సిలిం డర్ ని కూడా కేవలం 4 వందల రూపాయలకు అందించనున్నామని ఆయన అన్నారు. రైతు బీమా లాగానే కెసిఆర్ ధీమా ఇంటింటికి బీమా అని ఒక పథకం ప్రవేశపెట్టాలని అందులో రేషన్ కార్డు ఉన్న ఇంటి పోషకులు మరణిస్తే ఆ కుటుంబానికి 5 లక్షల రూపాయల బీమా మొత్తాన్ని అందించనున్నామని అన్నారు. అరుణ పూర్ణ పథకం కింద రేషన్ కార్డును ప్రతి ఇంటికి సన్నబియ్యం అందజేస్తామన్నారు. దివ్యాంగుల కోసం అన్ని విధాలా ఆలోచిస్తున్నా కేసిఆర్ ప్రభుత్వాన్నీ కాపాడు కోవాలన్నారు. ప్రతి ఒక దివ్యంగుడు ఒక సైనికుడిలా పని చేసి టిఆర్ఎస్ ప్రభుత్వానికి ఓటు వేసేలా చూడాలని కోరారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్ కల్లేపల్లి రమాదేవి, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ పావని గౌడ్ లతోపాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల ఆకాంక్షల మేరకే కాంగ్రెస్‌లో చేరికలు

- మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్ సాగర్ రావు



లక్షెట్టిపేట్, నవంబర్ 25(మనం న్యూస్ ): ప్రజల ఆకాంక్షల మేరకే కాంగ్రెస్ లో బీఆర్ఎస్ నాయకులు చేరుతున్నారని మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ మెంబర్ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. శనివారం పట్టణంలోని పాత బస్ స్టాండ్ ఏరియాలో పలువురు బీ ఆర్ ఎస్ నాయకులు ప్రేమ్ సాగర్ రావు సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ, మంచిర్యాల కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ బీఆర్ఎస్ అవినీతిమయంగా మారిందన్నారు. అభివృద్ధి పేరుతో కుటుంబ పాలన రాష్ట్రంలోను, మంచి ర్యాల నియోజకవర్గంలోనూ కొనసాగుతున్నదని ఆరోపించారు. ముఖ్యం గా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పని చేయని దివాకర్ రావుకు ప్రజ లు ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. అంతేకాకుండా తాను అధికారంలో లేకున్నా కూడా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి, సేవలాదిస్తున్నట్లు వివరించారు. ఈ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కు ఒక్క అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు బీ ఆర్ ఎస్ రాష్ట్ర మహిళా కార్యదర్శి రామిళ్ల శారద,లక్షెట్టిపేట్ మాజీ సర్పంచ్ గాజుల కమలాకర్ గౌడ్, ఇతర ముఖ్య నాయకులు ప్రేమ్ సాగర్ రావు సమ క్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మున్సి పల్ అధ్యక్షుడుఆరీఫ్,ముక్రమ్,రాజు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ పాలనను ఓడించి కాంగ్రెస్‌ను గెలిపించండి

- కాంగ్రెస్ అభ్యర్థి డా. కవ్వంపల్లి సత్యనారాయణ



తిమ్మాపూర్, నవంబర్ 25 (మనం న్యూస్):మానకొండూర్ నియోజకవర్గం తిమ్మాపూర్ మండలం తిమ్మాపూర్,మన్నెంపల్లి, తదితర గ్రామాలలో శని వారం కాంగ్రెస్ అభ్యర్థి డా. కవ్వంపల్లి సత్యనారా యణ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ప్రచారంలో పాల్గొన్న కవ్వంపల్లి కి తిమ్మాపూర్, మన్నెంపల్లి గ్రామాల్లో మంగళహరతులు, డప్పు-చప్పుళ్లతో ఘన స్వాగతం పలికిన మహిళలు, ప్రజలు, పార్టీ శ్రేణులు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి డా. కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ గత పదేండ్లు కెసిఆర్ గడీల, దొరల అసమర్థ పాలనలో నియంతృత్వ,అవినీతి, అరాచక శక్తులు,నాయకులు రాష్ట్రాన్ని పాలించడంతో అభివృద్ధి శూన్యం అని, అభివృద్ధి కుంటు పడి, పేద, సామాన్య ప్రజలకు ఎలాంటి ప్రయోజనం జరగలేదు అనే వాస్తవం అని గ్రహించిన బడుగు, బలహీన వర్గాల ప్రజలు సామాజిక న్యాయం కావాలంటే కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అని గ్రహించిన ప్రజలు ఈ సారి కాంగ్రెస్ పార్టీకి అధికార కట్టబోతున్నారని పేర్కొ న్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 6 గ్యారెంటీ పథకాలను కేవలం వంద రోజుల్లో అమలు చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మొరపల్లి రమణా రెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, గోగూరి నరసింహారెడ్డి, శ్రీగిరి రంగారావు, గవ్వ రాజేందర్ రెడ్డి, ఎస్.ఎల్ గౌడ్, పోలు రాము, పోలు రమేష్, మాజీ సర్పంచ్ గడ్డం సుగుణ, తూముల శ్రీనివాస్,రావుల శ్రీనివాస్ గౌడ్, బుర్ర కనకయ్య, జేజేల సంపత్, గుంటి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, కిరణ్ తో పాటు పార్టీ శ్రేణులు, మహి ళలు, యువకు లు, గ్రామస్తులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం

- ప్లంబర్ యూనియన్ సభ్యులు తీర్మాణం



వేములవాడ, నవంబర్ 25 (మనం న్యూస్): అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహరావుని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ప్లంబర్ యూనియన్ సభ్యులు తెలిపారు .శనివారం రోజున చల్మెడ నివాసంలో వేములవాడ ప్లంబర్ యూనియన్ కార్మికులతో ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 30 న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటేసి, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. అనంతరం ప్లంబర్ కార్మికులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పనులు చూసి రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయని ప్లంబర్ యూనియన్ సభ్యులు ఏకతాటిపైకి వచ్చి చల్మెడకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామన్నారు. ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో చల్మెడను ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని ఏకగ్రీవతీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు అబ్దుల్ రజాక్, ఉపధ్యక్షుడు గంగాధర్, శంశుద్దీన్, కార్యవర్గ సభ్యులు బొడిగే నవీన్ కుమార్, ప్రసాద్, నాగుల ప్రవీణ్, బొజ్జ శ్రీనివాస్, 50 మంది సభ్యులు పాల్గొన్నారు.

## కెసిఆర్‌తోనే పరిశ్రమల స్థాపన సమస్యలు పరిష్కారం

- అభివృద్ధి కొనసాగించేలా కారు గుర్తుకు ఓటు వేయండి
- రామగుండం బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్




గోదావరిఖని, నవంబర్ 25 (మనంన్యూస్):కెసిఆర్ హామీ మేరకు ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రామగుండంలో పరిశ్రమల స్థాపనతో పాటు అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని బిఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్ స్పష్టం చేశారు. శనివారం బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోదావరిఖనిలో జరిగిన సీఎం కేసీఆర్ సభకు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేసిన నియోజకవర్గ ప్రజలకు, సహకరించిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు. గత పదేళ్లుగా రాష్ట్రంలో మెరుగైన సంక్షేమ పథకాలను అమలుపరుస్తున్న సిఎం కేసిఆర్ కి కృతజ్ఞతలు తెలిపేందుకు సుమారు 50 వేల మంది లబ్ధిదారులతో సహా మొత్తం 80 వేల మంది సభకు హాజరైనట్లు తెలిపారు. గోదావరినదికి కరకట్ట నిర్మాణం, ఎస్టీపీలు, నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పన చేయాలని సిఎంని కోరడం జరిగిందని, దానికి కెసిఆర్ సానుకూలంగా స్పందించారన్నారు. రాష్ట్ర మంత్రి కేటీఆర్ రామగుండం నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటానని ప్రకటించారన్నారు. ఎన్నికలు అనంతరం కేటీఆర్ ని ఇక్కడికి ఆహ్వానించి అభివృద్ధి పనులకు ప్రారంభిస్తామని వెల్లడించారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా కొందరు నాయకులు సోషల్ మీడియా ద్వారా తనపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని, అలాంటి వాటిని ఎవరు నమ్మవద్దన్నారు. పదేళ్ల కాలంగా జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగించేలా ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి బిఆర్ఎస్‌ను గెలిపించాలని చందర్ కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్ రమణారెడ్డి, కో ఆప్షన్ మెంబర్లు వంగ శ్రీనివాస్ గౌడ్, బుచ్చిరెడ్డి, నాయకులు కౌశిక హరి, గోపు ఐలయ్య యాదవ్, నడిపెల్లి మురళీధర్ రావు, నూతి తిరుపతి, మెతుకు దేవరాజు, జక్కుల తిరుపతి, చిప్పరాజేశం, గాదం నందు, యాసర్ల తిమోతి, బెంద్రే నాగభూషణం అల్లంఐలయ్య,ములకలగోవర్ధనశాస్త్రి, తదితరులు పాల్గొన్నారు

## వివేకానందలో యువ ఓటర్లకు అవగాహన

కరీంనగర్, నవంబర్ 25 (మనం న్యూస్) : హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక వివేకానంద డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో నేను తప్పక ఓటు వేస్తాను,కానీ డబ్బుకు ప్రలోభ పడి కాదు, మీ ఓటే ఒక ప్రశ్నించే గొంతుగా కావాలి అనే నినాదంతోముద్రించిన వాలపోస్టర్‌ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ ఆవిష్కరించారు .అనంతరం విద్యార్థులకు (యువ ఓటర్లకు) అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటి దన్నారు. ప్రతి ఒక్కరు ఈనెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో వినియోగించుకోవాలని ఏ లాంటి ప్రలోభాలకు లొంగిపోకుండా నీతి నిజాయితీ గల నాయకుని ఎన్నుకోవాలని తద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు కొండ కింది వేణుగోపాల్ శర్మ, ముని గోపాల్,అధ్యాపకులు డాక్టర్. గోపి క్రిష్ణ,డాక్టర్. అలీ ఖాన్,డాక్టర్. కిరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెప్పాలి

- ఆర్టీసీ కార్మికులకు అండగా ఉంటాం
- రామగుండం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాజ్ ఠాకూర్



గోదావరిఖని, నవంబర్ 25 (మనం న్యూస్) : మాయ మాటలతో కార్మికులను మోసం చేసిన కేసీఆర్ ప్రభుత్వానికి ఓటుతో బుద్ధి చెప్పాలని రామగుండం కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కోరారు.శనివారం గోదావరిఖని ఆర్టీసీ కార్మికులకు కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్టీసీకార్మికులకు అండగా ఉంటామని, కార్మికుల సమ స్యలను అసెంబ్లీలో ప్రస్తావించి పరిష్కరిస్తామని తెలిపారు. గత 25 సంవత్సరాలుగా రామగుండం ప్రాంత సమస్యలపై కొట్లాడుతున్న నన్ను రానున్న ఎన్నికల్లో గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు,వివిధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆల్ ఫోర్స్ పాఠశాలలో కార్తీక పౌర్ణమి వేడుకలు



సుల్తానాబాద్,నవంబర్ 25, (మనం న్యూస్) : కార్తిక పౌర్ణమి రోజున మహిళలు ప్రత్యేక పూజలు చేస్తూ తమ సౌభాగ్యం కోసం పసుపు, కుంకుమ, పుష్పాలు తాంబూలాలతో పాటు కార్తీక పురాణ పుస్తకాలు దానంగా ఇవ్వడం చాలా మంచిదని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత ఈ నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం సుల్తానాబాద్ ఆల్ఫోర్స్ పాఠశాలలో కార్తిక పౌర్ణమి వేడుకలను చిన్నారులు చేత ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా ప్రతి పండుగ యొక్క విశిష్టతను తెలిపేందుకు విద్యార్థులచే నిర్వహిస్తామని తెలిపారు. దీంతో విద్యార్థుల్లో ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడుతుందన్నారు అనంతరం విద్యార్థుల చేత ధాత్రి దామోదర తులసీమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు విద్యార్థులు చేసిన పూజా విధానం ప్రత్యేకంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకు బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం ఇవ్వలేదు

- పోడు భూముల రైతులకు పట్టాలు ఇవ్వలేదు
- కాళేశ్వరం బ్యాక్ వాటర్ తో పంట పొలాలు మునిగిపోయాయ్
- మంథని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రుపట్ల సునీల్ రెడ్డి

మంథని,నవంబర్25,(మనం న్యూస్): ఒక్కసారి మంథని ఎమ్మెల్యే గా అవకాశం ఇవ్వండని అన్ని విధాలుగా మంథని నియోజకవర్గన్ని అభివృద్ధి చేసి చూపిస్తా అని బిజెపి పార్టీ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రుపట్ల సునీల్ రెడ్డి అన్నారు నాగేపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో మంథని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రుపట్ల సునీల్‌రెడ్డి పాల్గొన్నా రు.ఈ సందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ ఇసుక లారీలతో రోడ్లు అన్ని ధ్వంసం అయ్యి పోతు న్నాయి.పోడు భూములను సాగు చేసుకుంటున్న రైతులకు బిఆర్ ఎస్ ప్రభుత్వం పట్టాలు ఇవ్వలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌తో రైతులు వందల ఎకరాలు పంట పొలాలు మునిగిపోయాయన్నారు. బిఆరెస్ ప్రభుత్వం పంట నష్ట పోయిన రైతులకు నష్ట పరిహారం కూడా ఇవ్వలేదని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు .బీజేపీ పార్టీ అధికారంలో వచ్చిన వెంటనే ప్రజల సమస్యలు అన్ని పరిష్కరిస్తామని పేర్కొన్నారు. మంథని ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వండని అన్ని విధాలుగా మంథని నియోజకవర్గన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని సునీల్ రెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ పార్టీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి మంథని ఎమ్మెల్యేగా తనను గెలిపియాలని సునీల్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ నాయకులు ,కార్యకర్తలు,మహిళా నాయకురాలు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏడవ వార్డులో బిఆర్ఎస్ ముమ్మరంగా ప్రచారం

● కారుగుర్తుకు ఓటెయ్యాలని ఇంటింటి ప్రచారం



మందమర్రి, నవంబర్ 25. (మనంన్యూస్): మందిమర్రి మున్సిపాలిటిలోని ఏడవ వార్డులో బిఆర్ఎస్ నాయకులు నలువాల సమ్మయ్య గోర్రె రాంచందర్ ఆధ్వర్యంలో సుమారు 200 మంది మహిళలతో దోరబంగాల పాల చెట్టు ఏరియాలో బాల్క సుమన్ చేపట్టిన అభివృద్ధి పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయ్యాలని ఇంటిటి ప్రచారాన్ని శనివారం నిర్వహించారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కారు గుర్తుపై ఓటు వేసి బాల్కసుమన్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఏడవ వార్డు గల్లీలో గులాబి జెండాలతో జై బిఆర్ఎస్ అంటూ మహిళలు ప్రచార హోలిని నిర్వహించారు. ఈ ప్రచారంలో ఏడో వార్డులోని మహిళలు, వృద్దులు, విద్యార్థినిలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి వేముల సమక్షంలో బిఆర్ఎస్‌లో భారీగా చేరికలు

● గులాబి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన మంత్రి వేముల



వేల్పూర్, నవంబర్ 25, (మనం న్యూస్): సీఎం కేసిఆర్ జనరంజక పాలన, బాల్కొండ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన ముఖ్య నాయకులు, యువకులు ఇతర పార్టీ కార్యకర్తలు రాష్ట్ర రోడ్డు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో బుధవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబి కండువా కప్పి పార్టీలోకి మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. వెల్కటూర్ గ్రామానికి చెందిన యువజన సభ్యులు, ఏర్గట్ల గ్రామానికి చెందిన యువకులు, కాంగ్రెస్ నుండి వేల్పూర్ మండల కేంద్రం ఆటో యూనియన్ సభ్యులు బిఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలిపుతూ పార్టీలో చేరికయ్యారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కౌశిక్‌రెడ్డి గెలుపు కోసం ప్రత్యేక పూజలు



వీణవంక, నవంబర్ 25, (మనంన్యూస్): మండలంలోని ఘన్ముక్ల గ్రామంలోని శ్రీ భవానిశంకర శివాలయంలో బిఆర్ఎస్ పార్టీ శాసనసభ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందాలని శనివారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోడె మొక్కు చెల్లించి 101 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు నాగిడి సంజీవరెడ్డి, గ్రామ సర్పంచ్ జున్నూతుల సునీత మల్లారెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ కట్కూరి మధుసూదన్‌రెడ్డి నాయకులు కాంతాల రాజిరెడ్డి, ఎడ్ల రాఘవరెడ్డి, గుడిపాటి శివారెడ్డి, భగవాన్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, రాజకొమురయ్య, గాజుల విజయ్, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రసమయిని భారీ మెజార్టీతో గెలిపించండి

● రాష్ట్ర ప్రణాళికా బోర్డు ఉపాధ్యక్షులు వినోద్‌కుమార్



మానకొండూరు, నవంబర్ 25 (మనం న్యూస్): మానకొండూరు బిఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్‌ను మూడోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుని, నియోజకవర్గాన్ని మరింత ముందుకు తీసుకుపోయే బాధ్యత ప్రజలపైనే ఉందని రాష్ట్ర ప్రణాళికా బోర్డు ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. శనివారం మండలంలోని ఊటూరు గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో రసమయి బాలకిషన్, జివి.రామకృష్ణారావులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి నాయకులు చేస్తున్న మోసపూరిత మాటలను నమ్మవద్దని, వారి మాటలను నమ్మితే మోసపోయి గోస పడతామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి రసమయి బాలకిషన్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. వ్యవసాయానికి 24 గంటలపాటు విద్యుత్ ను సరఫరా చేస్తున్న బిఆర్ఎస్ కావాలా..? కేవలం మూడు గంటల పాటు విద్యుత్తు వ్యవసాయానికి సరిపోతుందన్న కాంగ్రెస్ పార్టీ కావాలా..?, ప్రజలు నిర్ణయం తీసుకోవాలని వినోద్ కుమార్ అన్నారు.

# తెలంగాణ ఎన్నికలు దొరలకు ప్రజలకు మధ్య యుద్ధం

● భోదన్ కాంగ్రెస్ విజయభేరి సభలో అగ్రనేత రాహుల్ గాంధీ





భోధన్,నవంబర్25(మనం న్యూస్): తెలంగాణలో జరుగుతున్న ఎన్నికలు కేవలం శాసనసభ ఎన్నికలు కావని, దొరలకు తెలంగాణ ప్రజలకు మధ్య జరుగుతున్న యుద్ధం అని కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధి వ్యాఖ్యానించారు. శనివారం బోధన్ పట్టణంలో నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి భారి బహిరంగ సభకు హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసిఆర్ కాళేశ్వరంలో లక్ష కోట్ల కుంభకోనం చేశారని అన్నారు. ప్రాజెక్టునుతాను స్వయంగా పరిశీలించానని, తెలంగాణ దొరలకు మొదటి, చివరి కుంభకోణం ఇదే కావాలి అన్నారు. దరణి పోర్టల్‌తో రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్ ను నిర్వీర్యం చేస్తామన్నారు. కేసిఆర్ మళ్లి అధికారంలోకి వస్తే పేదల భూములు గుంజుకుంటారని అన్నారు. కేసిఆర్ చదువుకున్న పాఠశాల కాంగ్రెస్‌పార్టీ కట్టిందని అన్నారు. హైదరాబాద్ నగరాన్ని ఐటి సిటిని చేసింది కాంగ్రెస్ పార్టి అన్నారు.మెట్రో కూడా కాంగ్రెస్ హయాంలోనే నిర్మాణం జరిగిందన్నారు. కేసిఆర్ ప్రభుత్వంలోని మంత్రులు దోపిడి దారులు అన్నారు. లిక్కర్ మాఫియా భూదందాలతో కేసిఆర్ కుటుంబానికి సంబంధం ఉన్నాయన్నారు.

### మార్పుకోసం నా నిర్ణయం.....

### మాజి మంత్రి మండవ వెంకటేశ్వరావు

వ్యక్తుల మీదో నాయకుల మీదో నాకు కోపం లేదని తెలంగాణ సమాజం ఆలోచిస్తుంది కాబట్టే నేను ఆలోచించాల్సి వచ్చిందని మాజి మంత్రి మండవ వెంకటేశ్వర రావు అన్నారు. శనివారం రాహుల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ 60 ఏళ్ల పోరాటంలో ఎంతో మంది బలిదానాలు జరగాయన్నారు. ఇలాంటి ఎన్నో పోరాటాలు చూసే సోనియాగాంధి తెలంగాణ ఇచ్చారని గుర్తు చేశారు. ఎన్నోసార్లు అడిగినా పోటీలో ఉండే ఆలోచన లేదు కాబట్టే ఇప్పటికి ఇలానే ఉన్న అన్నారు. తెలంగాణ పరిపాలన గాడి తప్పిందని, పోరాడే శక్తిని అనిచివేసినందుకే నేను పార్టీ మారానన్నారు.

## తెలంగాణను కెసిఆర్ అవినీతిమయం చేశారు

● తెలంగాణలో ముస్లింలను అధికార పార్టీ తప్పుదోవ పట్టిస్తుంది

● ముఖ్యమంత్రి యోగి ఆధిత్యనాథ్



రాజన్న సిరిసిల్ల, నవంబర్ 25 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ అవినీతి మయం చేశాడని యుపి సిఎం ఆదిత్యనాథ్ వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం వేములవాడ పట్టణంలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్నారు. బిజెపి అభ్యర్థి చెన్నమనేని వికాస్ రావుకు భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా యోగి అధిత్య నాథ్ మాట్లాడుతూ తెలంగాణ సంస్క ృతి, సంప్రదాయాలు చాలా గొప్పవన్నారు. తెలంగాణ కోసం మీరందరూ కొట్లాడారని, రాష్ట్ర ఆవిర్భావం అనంతరం ఇక్కడ అధికార నాయకులు రాష్ట్రాన్ని అవినీతి మయం చేశారని విమర్శించారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ మిమ్మల్ని మోసం చేస్తున్నాయని, తెలంగాణలో ముస్లింలను అధికార పార్టీ తప్పుదోవ పట్టిస్తుందన్నారు. 1969 నుండి 2014 వరకు నిధులు నీళ్లు నియామకాలు లక్ష్యాన్ని పూర్తి చేయలేదని, మిగులు నిధులు ఉన్న రాష్ట్రాన్ని కెసిఆర్ అప్పుల పాలు చేశారని మండిపడ్డారు. బిఆర్ఎస్ భ్రష్టాచార్ రాష్ట్ర సమితిగా మారిందని, 2017కు ముందు ఉత్తర ప్రదేశ్ ఎలా ఉందో ఇప్పుడు ఎలా ఉందో గమనించాలని తెలిపారు. డబుల్ ఇంజన్‌గా సర్కారు యూపి రూపు రేఖలు మారాయని పేర్కొన్నారు. ఆరేళ్ల క్రితం యూపీ ఇలానే ఉందని, యూపి 55 లక్షల ఆవాస్ యోజనతో పాటు రైతు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. డబుల్ ఇంజన్ అంటే బుల్లెట్ స్పీడ్ లో వెళ్లే వాహనం లాంటిడన్నారు. నరేంద్ర మోడీ నేతృత్వంలో బారతదేశం విలువ పెరిగిందని, ప్రపంచ దేశంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చిందన్నారు. దేశంపై దాడి చేసిన ఎవరిని వదలమనీ,దేశ ప్రజల రక్షణ ఉన్న ప్రభుత్వం బీజేపీ అని తెలిపారు. రోడ్లు, రైల్వే, మెట్రో మౌళిక వసతుల కల్పనలో బిజెపి ప్రభుత్వం దేశాన్ని ముందు వరుసలో ఉంచిందని,కాంగ్రెస్, బిఆర్ఎస్ లకు ఉమ్మడి దోస్తీ ఐఎం అన్నారు.కాంగ్రెస్ అధికారంలో ఉంటే కరోనా పరిస్థితుల్లో వాక్సిన్ ఇంచ్చేవారా, పేదలకు ఉచిత బియ్యం ఇచ్చేవారా అని గుర్తుచేశారు. దేశానికి సేవ చేసిన విద్యాసాగర్ రావు కుమారుడిని గెలిపించి వేములవాడ అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. వికాస్ రావు ఎన్నికల్లో గెలిచిన తర్వాత జనవరి 22 న అయోధ్యకు రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ,జిల్లా ప్రధాన కార్యదర్శి రెగుల మల్లికార్జున్,పట్టణ అధ్యక్షుడు రేగుల సంతోష్ బాబు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాయమాటలతో వస్తోన్న బిజెపి, బిఆర్ఎస్‌లను తరిమికొట్టాలి

● కాంగ్రెస్‌కు ఓటేసి.. మోసగాళ్లకు బుద్ధి చెప్పండి

● హుజురాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి వొడితెల ప్రణవ్



జమ్మికుంట, నవంబర్ 25, (మనం న్యూస్): మాయమాటలతో ప్రజలను మోసం చేసేందుకు వస్తున్న బిజెపి, బీఆర్ఎస్ పార్టీలను ప్రజలు తరిమికొట్టాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితెల ప్రణవ్ పిలుపునిచ్చారు. గతంలో కల్లిబొల్లి మాటలతో అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్, బిజెపిలు ప్రజలను మోసం చేయడమే తప్ప, సంక్షేమం కోసం పాటుపడలేదన్నారు. శనివారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం, అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజలందరి కష్టాల్లో తోడుంటానని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని ప్రజలకు హామీనిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పది సంవత్సరాలపాటు రాష్ట్రాన్ని పాలించింది ప్రజలకు చేసింది ఏమిటని ప్రశ్నించారు. మేనిఫెస్టో రూపొందించిన తర్వాత తాము నిర్ణయించిన 500 గ్యాస్ సిలిండర్ ధరను 400 కి ఇస్తాననడం విడ్డూరంగా ఉందన్నారు. గత పదేళ్లుగా అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకు రాని సిలిండర్ ఇప్పుడు ఎందుకు గుర్తొచ్చిందని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి మనం బహుమానంగా ఇచ్చేది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే అన్నారు. నియోజకవర్గంలోని హమాలి కార్మికుల సంక్షేమం కోసం హమాలీ బోర్డు ఏర్పాటు కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. హుజురాబాద్ నియోజకవర్గం గడ్డమీద ఎగిరేది కాంగ్రెస్ జెండానేనని ఆయన అన్నారు. యువకుల ఉన్నత చదువుల కోసం నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఏ ఒక్క మండలంలో స్టడీ సెంటర్ లేదని, నియోజకవర్గంలోని ప్రతి మండలానికి స్టడీ సెంటర్, డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఏడు సార్లు హుజురాబాద్ నియోజకవర్గం నుండి గెలుపొందిన వ్యక్తి ఈ ప్రాంతానికి చేసింది ఏమీ లేదన్నారు. మళ్లీ మూడేళ్ల క్రితం వచ్చి నన్ను చంపుకుంటారో సాదుకుంటారో... అంటే మళ్ళీ అవకాశం ఇచ్చినప్పటికీ హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధికోసం ఒక్క రూపాయి నిధులను సైతం తీసుకురాలేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి అరుకాల వీరేశలింగం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొన్నగంటి శారద మల్లయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకన్న, ఎగ్గని శ్రీనివాస్, సలీం, ఎర్రం సతీష్ రెడ్డిలతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మోత్కులగూడెం గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిసి జనగణనకు మోడీ సర్కారు వెంటనే ఆదేశాలివ్వాలి

● జిల్లా బిసి సంఘాల ఐక్యవేదిక




మంచిర్యాల, నవంబర్ 25, (మనం న్యూస్ ): దళితుల విషయంలో మోడీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ తరహాలోనే బిసి జన గణనకు సైతం సత్వరం ఆదేశాలివ్వాలని మంచిర్యాల జిల్లా బిసి సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేసింది. శనివారం మంచిర్యాల పట్టణంలో వివిధ బిసి సంఘాల నాయకులతో బిసి ఐక్యవేదిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఐక్య వేదిక నాయకులు మాట్లాడుతూ పది శాతం జనాభా ఉన్న మాదిగల విషయంలో చూపుతున్న శ్రద్ధ, 60 శాతం జనాభా ఉన్న బీసీల విషయంలో కూడా చూపెట్టాలని డిమాండు చేసారు. అధికారంలోకి వస్తే బిసి జనగణన చేపడతామని హామీ ఇచ్చి, పది సంవత్సరాలు దాటినా ఎలాంటి పురోగతి లేదని, ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ వ్యతిరేకమని సుప్రీంకోర్టు తీర్పిచ్చిందని, బిసి జనగణన విషయంలో ఎలాంటి అడ్డంకులూ లేవని వారన్నారు. అన్ని పార్టీలు సమర్ధించినా నరేంద్ర మోడీ ప్రభుత్వం బిసి జనగణన మొదలు పెట్టకపోవడంబాధాకరమని, అగ్రవర్ణాల ఒత్తిళ్లకు తలొగ్గి మెజార్టీ వర్గాలైన బీసీలకు అన్యాయం చేస్తున్నారని వారు ఆరోపించారు. బీసీల హక్కుల విషయంలో చొరవ లోపించడం బీసీ వర్గాలను మోసగించడమేనని, ఆలస్యం చెయకుండా బీసీ జనగణనచేపట్టి, బీసీ రిజర్వేషన్ల పెంపుదల చేసే వారికే బీసీ వర్గాల మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. బిసి జన గణనకు సత్వరం ఆదేశాలిచ్చి, బిసి రిజర్వేషన్ల పెంపుకు కమిటీ వేయాలని, రిజర్వేషన్లపై హక్కు కులవివక్షకు గురైన బీసీ, ఎస్సీ, ఎస్టీలకే ఉంటుందని, అగ్రవర్ణాల 10 శాతం రిజర్వేషన్లను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీఐక్యవేదిక మంచిర్యాల జిల్లా కన్వీనర్ వడ్డేపల్లి మనోహర్, బీసీ నాయకులు కోటిలింగం, సుంక లక్ష్మణ్, సోమన్న, సీనియర్ నాయకులు కనుకుంట్ల మల్లయ్య, గాండ్ల తెలికుల సంఘం జిల్లా అధ్యక్షుడు బుద్దె చంద్రమౌళి, సామాజిక న్యాయవేదిక కన్వీనర్ రంగు రాజేశం, మేరు సంఘం నాయకులు మాడిశెట్టి విశ్వం తదితరులు పాల్గొన్నారు.

## నాకు అవకాశమివ్వండి...

● తరుగు లేకుండా వడ్లు కొనుగోలు చేయిస్తా

● బాండ్ పేపర్ రాసిచ్చిన బిజెపి అభ్యర్థి రఘునాథ్



మంచిర్యాల, నవంబర్ 25, (మనం న్యూస్): రాబోయే ఎన్నికల్లో తనను గెలిపిస్తే తరుగు లేకుండా వడ్లు కొనుగోలు చేయిస్తానని బిజెపి అభ్యర్థి రఘునాథ్ ఎరవెల్లి హామీనిచ్చారు. ఈ మేరకు ఆయన బాండ్ పేపర్ రాసిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా దండేపల్లి, కన్నెపల్లి, గూడెం, రంగపల్లి గ్రామాల్లో శనివారం రఘునాథ్ ఇంటింటికి వెళ్ళి ప్రజలను కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారం, అభివృద్ధి కొరకు బిజెపి అవకాశం ఇవ్వాలని కోరారు. కేవలం బిజెపితోనే సుపరిపాలన సాధ్యమన్నారు. బిజెపి ప్రకటించిన మేనిఫెస్టోలో అన్ని వర్గాల ప్రజలకు ఫలాలు అందేలా రూపొందించడం జరిగిందని, బిజెపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ప్రతి ఒక్క హామీ నెరవేరుస్తామని రఘునాథ్ తెలిపారు.

## సేవా కార్యక్రమాలను అడ్డుకోవడం తగదు

● యుప్‌టీవి అధినేత పాడి ఉదయ్‌నందన్‌రెడ్డి



వీణవంక, నవంబర్ 25, (మనం న్యూస్): ఆధునికగ్రామదర్శిని స్వచ్ఛంద సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తుంటే తనను కొందరు అడ్డుకుంటున్నారని, మహిళలను అవమానించడం చేస్తున్నారని,దళితులను బీసీ కులస్థులను అణగదొక్కడంతో విసుగుచెంది భారతీయజనతాపార్టీకి తాను మద్దతు తెలుపుతున్నట్లు యుప్ టీవి అధినేత పాడి ఉదయ్‌నందన్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంకేంద్రంలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఉదయ్‌నందన్‌రెడ్డి మాట్లాడుతూ యుప్‌టీవిని ప్రపంచదేశాల ప్రజలు వీక్షిస్తున్నారని, తెలంగాణ ఉద్యమాన్ని ఎప్పటికప్పుడు ప్రచారం చేయడంతో తమకు మంచి ఆదరణ లభించిందని,గ్రామంలో ఆధునిక గ్రామదర్శిని ద్వారా యువతకు కంప్యూటర్ శిక్షణ, గత 2008 సంవత్సరం నుండి ఇప్పటి వరకు నిరంతరం కొనసాగిస్తూ వారికి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తున్నానని తెలిపారు. ప్రస్తుతం వీణవంక నుంచి 70మందికి ఉపాధి కల్పించడం జరిగిందని, అదేవిధంగా 220 మంది అనాధ నిరుపేద విద్యార్థులకు నెలకు వెయ్యి రూపాయల చొప్పున ఉపకారవేతనం ఇస్తున్నామని అన్నారు. గత దసరా పండుగకు స్వచ్ఛందంగా స్కాలర్‌షిప్‌లు విద్యార్థులకు పంపిణీ చేద్దామనుకుంటే నా మీద కేసుపెట్టించారని ఆవేధన వ్యక్తం చేశారు. ప్రధాని మోడి ప్రపంచ దేశాల్లో భారతీయుడు తల ఎత్తుకునేలా చేశాడని, అందుకే తాను బిజెపి పార్టీకి మద్దతు తెలుపుతున్నానని, ఈ నెల 30 న జరుగబోయే శాసనసభ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గ బిజెపిపార్టీ అభ్యర్థి ఈటల రాజేందర్ ను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన, యువత, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల హక్కులను కాపాడేది కాంగ్రెస్ మాత్రమే

● కాంగ్రెస్ అభ్యర్థి కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు

మంచిర్యాల, నవంబర్ 25, (మనం న్యూస్ ): సింగరేణి కార్మికుల హక్కులను కాపాడేది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని మంచిర్యాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు అన్నారు. శ్రీరాంపూర్ ఏరియా ఆర్‌కె న్యు టెక్ బొగ్గు గనిలో ఆయన శనివారం పర్యటించి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రపంచానికి వెలుగులు ఇచ్చే సిం గరేణి అని, సింగరేణికి రక్షణగా, సింగరేణి కార్మికులహక్కులను కాపాడేది ఒక్క కాంగ్రెస్ పార్టీ, మా యూనియన్ ఐఎన్టీయుసి మాత్రమేనన్నారు. కాంగ్రెస్ పార్టీ తిరగబడితే తప్ప సింగరేణి ప్రైవేటీకరణ ఆగలేదని బీఆర్ఎస్, బిజెపి ప్రభుత్వం మళ్ళీ వస్తే కుటుంబాలతో సహా కార్మికులంతా వలసలు పోయే పరిస్థితి వస్తుందని జాగ్రత్తన్నారు. సింగరేణి కార్మికులకు అన్ని తెలుసని, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయుసి రాష్ట్ర అధ్యక్షుడు బి.జనక్ ప్రసాద్, ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ వీర భద్రయ్య, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూనియన్‌కార్యకర్తలుపాల్గొన్నారు.

## మాయ మాటలు విని మోసపోవద్దు

● పిఎసిఎస్ వైస్ చైర్మన్ కందాల కొమురెల్లి



ఇల్లందకుంట, నవంబర్ 25, (మనం న్యూస్): ఎన్నికల సందర్భంగా విపక్షాలు చెపేప్ప మాయమాటలు విని మోసపోకుండా ఓటుతో బుద్ధి చెప్పాలని పిఎసిఎస్ వైస్ చైర్మన్ కందాల కొమురెల్లి ప్రజలకు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని లక్ష్మన్నపల్లెలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కందాల విక్రమ్ గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి ని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతాంగానికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ పోడేటి రామస్వామి పిఎసిఎస్ వైస్ చైర్మన్ కందాల కొమురెల్లి, ఎంపీటీసీ దంసాని విజయ కుమార్ వార్డ్ సభ్యులు రమేష్ రవీందర్ కుమారస్వామి వేణు దేవేందర్ రాజబాబు శ్రీనివాస్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు రాంరెడ్డి,రాజిరెడ్డి,ఎల్లయ్య యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

